# 6

## విజయవంతమైన మీ వివాహానికి ...

# వివాదములను పరిష్కరించుకొనుడి

వివాహమును గూర్చి ఒక విషయము ఖచ్చితమైనది. మీరు వివాహము చేసుకొన్న తరువాత మీరు మీ భార్య తరచూ కొన్ని సమస్యలను ఎదుర్కొందురు మరియు ఒకరి కొకరు విభేదించుకొందురు.

### ఎందుకు మీరు వివాహములో విభేదాలను కలిగియుంటారు?

విభేదాలనేవి ఎందుకు ఏర్పడుచున్నాయి? దీనికి అనేక కారణాలు ఉన్నప్పటికి కొన్ని ప్రాథమిక కారణాలను పరిగణలోనికి తీసుకొందాము.

**వారి యొక్క పూర్వస్థితుల మధ్య భేదాలు**

ఒక జంట యొక్క పూర్వపుస్థితి లేదా వారు వచ్చిన కుటుంబాలు వేరైయుండవచ్చు. ఇద్దరు మనుష్యులు వివాహములో ఒక చోటకి చేర్చబడినప్పుడు రెండు విభిన్న సంస్కృతులు ఏకమగుచున్నాయి. ఇద్దరు వేరు వేరు ఆచారసాంప్రదాయాలు కలిగి వివిధ విషయాలను విభిన్నముగా జరిగించు కుటుంబాలనుండి వస్తారు. బహుశా వారి కుటుంబములో భర్తయే సమస్త నిర్ణయాలను చేస్తుండి యుండవచ్చు, వారిలో ఒకరు పట్టణమునుంచి మరొక గ్రామమునుండియో వచ్చియుండవచ్చు, ఒకరు సంగీతమంటే యిష్టమున్నవారైయుండవచ్చు, ఇంకొకరు ఒంటరిగా ఉండటానికి యిష్టపడుతుండవచ్చు.

**లింగ భేదాలు**

వివాహములో భాగస్వాములైన వారు విభిన్నమైనవారుగా యుండవచ్చు ఎందుకనగా ఒకరు పురుషుడు మరియు ఇంకొకరు స్త్రీ. స్త్రీ పురుషులు భౌతికముగా మాత్రమే భిన్నమైనవారు కాదుకానీ, మానసికముగా, మనోభావాలలో కూడా విభిన్నమైనవారు.[1] వాటిలో కొన్ని సంస్కృతి సంబంధమైన గురుతులుగా ఉండగా కొన్ని వ్యక్తిగత మానసిక వ్యత్యాసములను బట్టి ఏర్పడినవి.[2] ఇంకొక మాటలో దేవుడే వారిని ఆవిధముగా సృష్టించాడు!

**వ్యక్తిత్వాల మధ్య భేదాలు**

వారి యొక్క భాగస్వామి యొక్క వ్యక్తిత్వాలు విభిన్నమైనవైయుండవచ్చు. ఒకరు మరొకరు వ్యక్తిగత ఆలోచన చేసే వారు కావచ్చు. ఒకరు ఇంటిని ఇరుకుగా ఉంచుటకు ప్రయత్నిస్తే ఇంకొకరు ఇంటిని విశాలముగా అనుకూలముగా ఉంచుటకు ప్రయత్నిస్తారు. ఒకరు రాత్రి చాలా సేపు మెలకువుగా ఉండాలనుకుంటే ఇంకొకరు ఉదయమునే మేలుకోవాలను కుంటారు.[3]

**"అపాయము సంభవించినప్పుడు"[4]**

ఇద్దరు మనుష్యులు కలిసియున్నప్పుడు ఇటువంటి విభేదాలనేవి చాలా పెద్దవిగా కనబడతాయి. పెండ్లికి ముందు ఆమె కలిగియున్న వ్యక్తిత్వము బహుశా కొంచెము సహించగలిగేదిగా మరియు ప్రీతి గొలిపేదిగా యుండివుండవచ్చు. కానీ, రెండుసంవత్సరాల తరువాత అది ప్రమాదకరమైనదిగా కనిపిస్తుంది. కొన్ని ప్రాముఖ్యమైన తేదీలను మర్చి పోవుటయనే మతిమరుపు మీరు ఒకరికొకరు అర్థము చేసుకొనుచున్న వివాహ జీవితములో ప్రారంభపు రోజులలో కొద్దిపాటు చిరాకుగా ఉండును. కానీ, వివాహము చేసుకున్న తరువాత కొన్ని సంవత్సరాలకు అది పెద్ద సమస్యగా మారును.

## విభేదాలను ఏ విధముగా ఎదుర్కొనగలవు?

అయితే? ప్రశ్నయేమనగా, అలాంటి సమస్యలు వచ్చినప్పుడు వాటిని ఎలా పరిష్కరించుకుంటావు? విభేదాల యెడల ఎలా వ్యవహరిస్తావు మరియు వివాహములోని విభేదాలను ఎలా పరిష్కరించుకొంటావు?

**విభేదాల యెడల త్వరగా ప్రతిస్పందించవలెను**

వివాహములో విభేదాలు వచ్చినప్పుడు అనేకసార్లు వాటి యెడల సరియైన రీతిలో స్పందించకపోవుటను తప్పక గమనించాలి.

*హింస.* వివాహములోని విభేదాల యెడల స్పందించు తప్పుడు మార్గమేదనగా, భౌతికమైన శక్తిని అనగా హింసను ఉపయోగించడం. భాగస్వామి ద్వారా వారు ఎంత పురికొల్పబడినప్పటికిని హింసకు పాలుపడుటయనేది ఎప్పుడూ సరియైనది కాదు.

*తీవ్రమైన కోపముతో బగ్గునమండిపడుట.* మీ భార్యగాని లేదా భర్తగాని మీకు ఇష్టములేని పనిని చేసినప్పుడు తీవ్రమైన ఉద్రేగముతో కోప పదజాలముతో లేదా కఠినమైన మాటలు మాట్లాడుటయనేది క్రైస్తవునికి ఎప్పుడు సరియైనది కాదు. దేవుని యొక్క ప్రజలు తమ కోపాన్ని మరియు వాక్కును నియత్రించుకొనవలెనని బైబిల్ తెలియజేస్తుంది.[5]

*వెళ్ళగ్రక్కుట.* ఇది కూడా తీవ్రకోపమునకు గురిచెందటానికి సూచించునదై ఒకనికి ఇష్టములేనిది జరిగినప్పుడు వాటిపై వేరొక సమయములో తన కోపమును నిరుత్సాహమును వెళ్లగుక్కుట. అయితే కొంతమంది నిపుణులు కోపమును లోపలదాచియుంచుకొనేకంటే దానిని బయటికి వెళ్ళగ్రక్కుటయే మంచిదనే సలహాను ఇచ్చిరి. మీకు ఇష్టములేనిదేదైనా జరిగినప్పుడు అటువంటిదానివలన అయోగ్యమైన రీతిలో ప్రతిస్పందించే అవకాశాలు కలవు. అవి కోపమును వెళ్ళగ్రక్కినవాటి విషయములోనే మంచిగా లేనప్పుడు అవి భాగస్వామికి మాత్రము ఎట్లు మేలైనవిగా ఉండును? క్రైస్తవునిగా నీవు నీ యొక్క సొంత భావాలను గూర్చి జాగ్రత్తపడినట్లు నీ భాగస్వామి యొక్క భావాలను కూడా పరిగణలోనికి తీసుకొనవలెను.

*విడాకులు లేదా విడిపోవుట.* మీరు మీ భాగస్వామి చాలా తీవ్రముగా ఒకరికొకరు విభేదించుకొని విరోధమును కలిగియున్నారు కాబట్టి ఆ వివాహము యిక ముగిసిందని అనుకొనుట కూడా తప్పు. క్రైస్తవునికి విడాకులనేది ఎన్నుకొనదగినవి కావు! ఇంకా చూచినట్లైతే విడాకులనేవి సమస్యలకు పరిష్కారము కాదుకానీ ఇంకా అనేకమైన గొప్ప సమస్యలను లేవనెత్తును.

విభేదాలు ఏర్పడినప్పుడు వివాహమునుండి విడిపోవుటకంటే నీవు నీ భాగస్వామి కలసి మీ వివాహమును ఫలవంతముగా ఉంచుకొనుటకు కలిసి కష్టపడి సమస్యలను పరిష్కరించుకొనుటకు పనిచేయుటకు తీర్మానించుకొనవలెను. వివాహములో "మ్యాజిక్" అనేది పోయింది కాబట్టి నేను విడాకులు పొందుచున్నానని పెండ్లియైన 20 సంవత్సరాలు తరువాత విడాకులు పొందుచున్న ఒక స్త్రీ చెప్పుచున్నది. వివాహమనేది మాయవలన ఏర్పడినది కాదు! వివాహమనేది ప్రయత్నము, నిబద్ధత వలన చేయబడింది. మీరు కృషి చేస్తే మీ వివాహము నిలుచును.

*వాస్తవము కాని ఆశలు.* ప్రతి సమస్యకు శుభప్రదమైన పరిస్కారం ఉంటుందనే ఆశతో వివాహ జంట విభేదాన్ని ఎదుర్కొనకూడదు.

ప్రజలు తమ గత చరిత్రను వివాహము యొద్దకు తెస్తారు. సాధారణముగా వారు 20 లేదా అంతకంటే ఎక్కువ సంవత్సరాలుగా ఒక రకమైన అలవాటు, మాట్లాడే విధానము, భావాలు, పాతుకపోయిన వ్యవహార శైలిని కలిగియుంటారు. ప్రతివ్యక్తి యొక్క వ్యక్తిత్వము వివాహము తరువాత చాలా మట్టుకు మార్పుచెందును. ఎవరో ఒకరు చెప్పినట్లు, "నీవు వివాహము చేసుకొనేవారి యెడల జాగ్రత్తగా ఉండవలెను. బలిపీఠం అతనిని మార్చదు, ఆచార సాంప్రదాయాలు అతనిని సరిచేయును!" నీకు చిరాకు కలిగిస్తాయి కాబట్టి మీ భాగస్వామి తన యొక్క పాత నమ్మకాలను, అభిప్రాయాలను, వైఖరిని లేదా అలవాట్లను మార్చుకోవాలని కోరుకొనవచ్చు.

## విభేదాలతో కలిసి జీవించుట నేర్చుకొనుట

మీరు ఏమి చేయగలరు? కొన్ని సందర్భాలలో సమస్యలతో పాటు జీవించుట నేర్చుకొనుటయే మీకు మంచిది. భర్త తన భార్యకు చిరాకు పుట్టించు అలవాటును కలిగియున్నట్లయితే దానిని విడిచిపెట్టి ఇంకా అనేక ఇతర మార్గాలలో అతను ఒక మంచి భర్తయని ఆమె గుర్తించవచ్చును. ఆ భర్త పనికి వెళ్ళుచూ, కుటుంబానికి కావసినవన్నీ ఏర్పాటు చేస్తారా మరియు మంచి తండ్రియైతే బహుశ ఆయన అన్నిటిని చేస్తూ కేవలము ఆమె కోరుకున్న కొన్నిటిని చేయలేకపోవుచున్నాడని సర్దుకొనిపోవచ్చు. అట్లే ఆమెకూడా ఇంటిని శుభ్రముగా ఉంచుచుండినట్లయితే తగినంత సొగసుగా ఉంచుకొనట్లయితే, మంచి తల్లిగా ఉంటే, అప్పుడు ఆ భర్త ఆయనకు చిరాకు కలిగించే ఏవోకొన్ని అలవాట్లను చూసిచూడనట్లుగా ఉంటూ ఆమె యొక్క విలువను బట్టి ఆమె యెడల కృతజ్ఞుడై యుండవచ్చు.

కొన్నిసార్లు "పరిష్కారములేదనే" పరిష్కారము తప్ప నిజమైన పరిష్కారము యుండదని వివాహ జంట గుర్తించవలసినవారైయున్నారు. దాని ఫలితముగా విభేదాలు కలిగియుండుటకు బదులు ఒకరినొకరు అంగీకరించుకొనుచూ జీవితములోని కొన్ని ప్రత్యేక ప్రదేశాలలో ఇతరుల యొక్క హక్కులు విభిన్నమైనవిగా ఉండవని అంగీకరించవలెను. అటువంటప్పుడు ఏం చేయాలో నిశ్చయించుట ద్వారా వాస్తవంగా అభిప్రాయాల విషయంలో విభేదించినప్పుడు సంఘ సభ్యులు ఏం చేయాలని బైబిల్ చెప్పుచున్నదో అదే చేయుచున్నారు.[6]

## భౌతిక విషయాలపై విభేదాలను పరిష్కరించుకొనుటకు వాక్యమును ఆశ్రయించుట

భౌతిక సంబంధమైన విభేదాలను పరిష్కరించుటలో మనము కొన్ని తప్పుడు ఆలోచనలను

కలిగియున్నాము. కానీ సరియైన మార్గమేది? వివాహపు జంట – ప్రత్యేకముగా యేసును అనుసరించాలనే జంట విభేదాలు లేదా విరోధములపట్ల ఎలా వ్యవహరించాలి?

*సమస్య యొక్క ఫలితమును విశ్లేషించుట.* మొట్టమొదటిగా అసలు సమస్యయనేది చర్చించడానికి కావలసినంత ప్రాముఖ్యమైనదా కాదా అని నిర్ణయించవలెను. మీ భాగస్వామిలో విషయాన్ని లేదా సమస్యలను చర్చించుటద్వారా రానున్న ప్రయోజనాలు చర్చించవలసిన విషయాన్ని వెలికి తీసుకురావటం వలన వచ్చు ప్రతికూల పర్యవసానాలను మించియుండునా?[7] "ఈ సమస్యలతో నేను జీవించుట నేర్చుకొనవలెనా?" అనే ప్రశ్నను నీవు వేసుకొనవలెను.

*మిమ్ములను మీరు పరీక్షించుకొనండి.* రెండవదిగా ఒక వేళ మీరు చర్చించుకొనబోయేది ప్రశ్నయైతే దానిని గూర్చి మీ భాగస్వామి వద్దకు వెళ్ళేముందు నిన్ను నీవు పరిక్షించుకొనవలెను. నీ కంటిలో దూలముంచుకొని నీ ఎదుటివాని కంటిలో నలుసును వెతుకుదువా అని బైబిల్ ప్రశ్నించినట్లు నీవు నీ భాగస్వామి యొక్క కంటిలో నలుసును తీసివేసే ముందు నీ కంటిలో దూలము తీసివేయబడినదో లేదో రూఢీపరచుకో (మత్తయి 7:3–5). దీనికి అదనముగా నీవు నీ యొక్క వైఖరిని పరిశీలించుకొనవలసినవాడవైయున్నావు: "ఎందుకు నేను ఈ విషయాన్ని గూర్చి ఇంతగా చింతిస్తున్నానని మరియు దీనిని వెలుగులోనికి తీసుకురావటం వలన నేను నా భార్యపై పగతీర్చుకొనుచున్నానా లేదా నీ భాగస్వామిని గూర్చి మనస్సులో మంచి ఆసక్తిని కలిగియున్నానా?" అని నిన్ను నీవు పరిశీలించుకొనవలెను.

*ఆలస్యము చేయకుము.* మూడవదిగా, మీ భాగస్వామి మీకు కోపము కలిగించునది ఏదైన చేసినట్లతే ఆ విషయమును గూర్చి మాట్లాడుటకు వాయిదా వేయవద్దు. "సూర్యుడుస్తమించువరకు మీ కోపము నిలిచియుండకూడదు" (ఎఫెసీయులకు 4:26బి; KJV) అని బైబిల్ చెప్పుచున్నది. లక్ష్యపెట్టని గాయమేదైన వ్యాప్తిచెందును ఒక మానసిక గాయము చిన్న దానినుండి పెద్దదయ్యేవరకు పట్టించుకొననిచో వ్యాప్తి చెందును. మరియు చీము పట్టవచ్చు. కొంతమంది వివాహమైనవారు పొందిన మంచి సలహా ఏమనగా ఎప్పుడు కోపముతో నిద్రించుటకు వెళ్ళవద్దు!

*జాగ్రత్తగా సంభాషించండి.* నాలుగవదిగా, ఒక సమస్యను గూర్చి నీవు నీ భార్యతో గానీ నీ భర్తతో గానీ మాట్లాడేటప్పుడు నీవు నీ మాటలను జాగ్రత్తగా ఎంచుకొనవలసినవాడవై యున్నావు. పౌలు చెప్పినట్లు, "ప్రతి మనుష్యునికి ఏలాగు ప్రత్యుత్తరమియ్యవలెనో అది మీరు తెలిసుకొనుటకై మీ సంభాషణ ఉప్పువేసినట్లు ఎల్లప్పుడు రుచిగలదిగాను కృపాసహితముగాను ఉండనీయుడి" (కొలొస్సయులకు 4:6; NRSV).[8] నీవు భార్యను లేదా భర్తను గానీ నిర్లక్ష్యము చేసినట్లుగా మాట్లాడవద్దు కానీ మేలైనది చేయాలన్నట్టుగా, నీవు కావాలనీ కోరినవారివలే ప్రేమతో మాట్లాడవలెను.

నీవు నిరుత్సాహపరచు నీ యొక్క భాగస్వామి యొక్క ప్రవర్తనను గూర్చి మాట్లాడేటప్పుడు నీవు ఎలా ఆలోచించాలి అనే దానిపై దృష్టిని కేంద్రికరించవలసినవాడవై యుండవలెనని వివాహముపై గల ఆనేక అధికారాలు సూచించుచున్నాయి. ప్రేమించుట లేదని మరియు తన యెడల ప్రేమకలిగిలేదని అని నీ భాగస్వామిని నిందించుటకు బదులు నిన్ను బాధపెట్టు ఆ ప్రవర్తనను గూర్చి నీ బాధలను వ్యక్తపరచుము.

*జాగ్రత్తగా వినుము:* అయిదవది, మీ భాగస్వామి యొక్క సమాధానమును జాగ్రత్తగా

వినుము. ఒక కథనానికి ఎల్లప్పుడు రెండువైపులు ఉంటాయి. మీ యొక్క భార్య లేదా భర్త యొక్క ప్రవర్తన సరియైనదిగా లేదు అనుటకు ఏ విధముగా కొన్ని కారణాలు ఉంటాయో అలాగే మీ భార్యగానీ, లేదా భర్తగానీ, ఆ విధముగా ఆలోచించడానికి లేదా మీరు ప్రాముఖ్యమైనవని అనుకొనుచున్నవి అంత చింతించదగినవి కావు అని అనుటకు కొన్ని కారణాలను కలిగియుండును. అలా జరుగుట ఏమైన అవకాశమున్నదేమో ఆలోచించండి! వారు చెప్పేది జాగ్రత్తగా వినుటవలన వారు మీతో సమానమైనవారని, మరియు తెలివైన వారని వారికి సూచించవచ్చు.

*ఇద్దరికి ఆమోద యోగ్యమైన పరిష్కారమును వెదకండి.* ఆరవదిగా, ఇద్దరిని సంతృప్తి పరచు పరిష్కారము కొరకు చూడండి ఒక వేళ మీ పిల్లలకు ఇవ్వవలసిన స్వేచ్ఛను గూర్చి మీ భార్య మీతో అంగీకరించుటలేదంటే ఆమె వారి పట్ల ఇంకా దూరదృష్టితో ఆలోచించుచుండి యుండవచ్చు బహుశా మీరు కలిగియున్న పరిష్కారము వలన మీ పిల్లలు కొన్ని విషయాలలో మరీ స్వాతంత్రమును కలిగియున్నవారిగా ఆమెకు కనిపించియుండవచ్చు. కాబట్టి వాటిని అనగా పరిస్థితులను మరలా పరిశీలించి అటు తరువాత పిల్లలను అనుమతించుట యే ఆమె యొక్క పరిష్కారమైయుండవచ్చు. అటువంటి పరిష్కారము గృహములో గొప్ప సమాధానమునకు దారీ తీయును.

కొన్ని సార్లు భార్యభర్తలు ఇరువురిలో ఒకరి యొక్క సమాధానము, ప్రశ్చాత్తాపము, చెడు ప్రవర్తన విడుచుటకైన ప్రతిజ్ఞ మరియు క్షమాపణ అడుగుటయై యుండవలెను. క్షమాపణ అవసరమైయుంటే స్వేఛగా క్షమాపణను అంగీకరించాలి.

*క్రైస్తవులు విధేయులైయుండాలని గుర్తించుకొనండి.* ఏడవదిగా, క్రైస్తవ సంబంధమునకు మూలము విధైయతయని మీరు గుర్తించుకొనవలసినవారై యున్నారు. క్రైస్తవులు ఒకరికొకరు (ఎఫెసీయులకు 5:21), ప్రభుత్వ అధికారులకు (రోమీయులకు 13:1; మత్తయి 5:41 చూడు) మరియు సంఘపెద్దలకు లోబడవలసినవారైయున్నారు (హెబ్రీయులకు 13:17). దాసులు యజమానులకు లోబడవలసిన వారైయున్నారు (ఎఫెసీయులకు 6:5), భార్యలు తమ భర్తలకు లోబడవలసినవారైయున్నారు (ఎఫెసీయులకు 5:22-24), మరియు పిల్లలు తమ తల్లిదండ్రులకు విధేయులై యుండాలి (ఎఫెసీయులకు 6:1). అందరు దేవునికి విధేయులై యుండాలి (యాకోబు 4:7). *క్రైస్తవులు తమకు నచ్చినట్లు నడుచుటకు నిశ్చయించుకొనకూడదు.* కాబట్టి క్రైస్తవులైన భార్యభర్తలు ఏకీభవించకపోయినట్లైతే ఒకరి కొకరు ఇచ్చివేయువారుగా తమ మనస్తత్వమును కలిగియుండవలెను.

*అవసరమైతే పరిస్థితిని అంగీకరించటానికి ప్రయత్నించండి.* ఎనిమిదవదిగా, ఒక వేళ ఒక పరిష్కారము లభించక ఇద్దరికి ఒప్పందము కుదరకపోతే అప్పుడు నీ భార్య యొక్క లేదా భర్త యొక్క ప్రవర్తనను అంగీకరించుటను నేర్చుకొనవలెను. భార్యభర్తలలో ఒకరు సమస్యను పరిష్కరించుకోవాలనే ఆసక్తి కలిగి ఇంకొకరు కలిగియుండకుంటే అటువంటి పరిస్థితి ఏర్పడుతుంది. వివాహములో భార్యభర్తలు ఒకరు తప్పుచేసినప్పుడు ఇంకొకరు దానికి ప్రతిగా తప్పు చేయుట న్యాయముకాదని క్రైస్తవులు తప్పక గుర్తించుకొనవలసిన వారైయున్నారు.[9]

మీ భార్యగాని భర్తగానీ తన ప్రవర్తనను గూర్చి సిగ్గుపడనిదై తన ప్రవర్తన మార్చుకొనకుండినట్లైతే అటువంటి ప్రవర్తనతో సర్దుబాటు కలిగి జీవించమని అడుగుట అతిగా ఉండునా?ఎలా నీవు దానిని చేయగలవు. అనేక విషయాలు నీకు సహకరించగలవు.

మీరు ఆ ప్రవర్తనలో పడుతున్న శ్రమలను ఎదుర్కొనుటకు క్రీస్తు మిమ్ములను బలపరచగలడు ప్రార్థన ద్వారా మీరు దేవుని యొక్క సహాయాన్ని స్నేహితుల యొక్క సహాయాన్ని - ప్రాముఖ్యముగా సంఘములోని స్నేహితుల సహకారాన్ని పొందవచ్చును. మరియు మీరు మారుమస్సుతో మీకు మరిన్ని అదనపు అవకాశాలుండును. అన్నిటికంటే పైగా ఒక మంచి క్రైస్తవుడుగా జీవిస్తుంటే మరియు ప్రేమించు భర్తగా లేదా భార్యగా జీవించుటవలన క్రమముగా "మేలైనది చేయులాగున" నీవు నీ భార్యను లేదా భర్తను ప్రోత్సహించవచ్చు (1 పేతురు 3:1, 2 చూడు).

భాగస్వామి ఉన్న స్థితిలోనే అంగీకరించుటయే మీకున్న ప్రత్యామ్నామం అయితే అప్పుడు నీవు కృపతో కోపము లేకుండా పగలు కలిగియుండక మరియు పగతీర్చుకొనకుండా పరిస్థితిని అంగీకరించుము. మీరు మీ భాగస్వామి యొక్క ప్రవర్తనను మార్చలేరు. కాని ఆ ప్రవర్తన యెడల మీ యొక్క వ్యవహార శైలిని మాత్రమే మార్చుకొనవచ్చు. విమర్శించకుండా!

## ముగింపు

ఈ సలహాలు క్రైస్తవ వివాహ జంటలు చేయవలసిన కొన్ని ఆదర్శప్రాయమైన అభిప్రాయాలను అందించుచున్నవి. వాస్తవానికి, క్రైస్తవులైన భార్యభర్తలు తమ మానవ నైజాన్ని బట్టి ఈ ఆదర్శప్రాయమైన అభిప్రాయాలను పాటించుటలో విఫలమవుతారు. వివాధాన్ని క్రైస్తవ విధానములో అంటే కొంచెము కష్టముతో కూడినది, మరియు సవాలు భరితమైనది. క్రీస్తు యొక్క మార్గము అంత సులువైనది కాదు ఏది ఏమైనప్పటికి ఈ ప్రయత్నము వలన వచ్చు ఫలితాలు దానికి మంచిదిగా ఉండును. వారు ఎంత త్వరగా పడిపోయారు అన్నది విషయము కాదు కానీ క్రైస్తవులైన వారు తమ జీవితములో ఉన్నతమైన ఆదర్శములను సాధించుటకు నిరంతరము కృషి చేస్తుండవలెను.

ఉదాహరణకు మీరు మీ సహనమును కోల్పోయి, దూషించినట్లుగా కఠినముగా మాట్లాడి విఫలమైనప్పుడు నీ వేం చేస్తావు? నీవు ఏం చేయాలంటే క్షమాపణ అడగాలి మరియు పశ్చాతాపపడాలి. అప్పుడు నీవు భాగస్వామి చేత క్షమించబడతావు అప్పుడు వారు ఆ తప్పులను మరియు ఆ సంఘటనలను ఎన్నటికి జ్ఞాపకము చేయరు. అప్పుడు మీరిద్దరు ఆనందభరితమైన కలయికను అనుభవించెదరు.

---

సూచనలు

[1]ఈ వివరాలను ఈ పుస్తకంనుండి తీసుకున్నాం: John Gray, *Men Are from Mars, Women Are from Venus* (New York: HarperCollins Publisher, 1992). [2]వివాహము చేసుకొనుచున్న ఒక జంటకి భేదాలు అవి నేర్చుకొనబడినవైనను లేదా సహజమైనవైనను కొద్దిపాటు తేడాను కలిగించును. రెండింటిలోను ఆ విభేదాలతో ఎదిరించుట ఎలా అనేదే ప్రశ్న. [3]కొన్ని సాదృశ్యమైన ఉదాహరణలు H. Norman Wright, *So You're Getting Married* (Ventura, Calif.: Regal, 1985), 191. [4]ప్రజలు ఎక్కువ సేపు గడుపుట వలన వారి యొక్క అలవాట్లు ఒకరికొకరు చిరాకు పుట్టించేవిగా ఉండును అన్ని The "peril of proximity" సూచించున్నది. [5]ఎఫెసీయులకు 4:29, 31; యాకోబు 1:19; మత్తయి 5:22; సామెతలు 15:1, 18; 16:32. [6]రోమ 14 చూడు. బైబిల్ మాటలలో, కావలసినదేమనగా "సహనం." ఇది పౌలుచే కొలొస్సయులకు 3:13లో సిఫారసు చేయబడింది. "ఎవడైనను తనకు హానిచేసెనని యొకడునుకొనిన యెడల ఒకనినొకడు సహించుచు ఒకనినొకడు క్షమించుడి. ప్రభువు మిమ్మును క్షమించినలాగున మీరును క్షమించండి." [7]మీ భాగస్వామి యొక్క ప్రవర్తన పాపపూరితమైనదనే ఒక సాధ్యమైన అంశాన్ని ఈ పాఠములో వివరించబడలేదు. అయితే అలా జరిగితే నీవేం

చేస్తావు? క్రైస్తవునిగా లేదా క్రైస్తవురాలిగా నీ భాగస్వామి నిత్యత్వములోనికి ప్రవేశించుటకు రక్షించబడాలని కోరుకుంటావు కాబట్టి బైబిల్ చెప్పిన ప్రకారము నీవు ఆమెతో మాట్లాడాలి ఆమె వద్దకు వెళ్ళాలి (గలతీయులకు 6:1; యాకోబు 5:19, 20; మత్తయి 18:15–20). నీ మాటలను తెలివిగా జాగ్రత్తగా ఎంచుకొనుచూ నీవు ప్రేమించిన వారిని మారుమనస్సు పొందుటకు ప్రోత్సహించవలెను. చాలా సంధర్భాలలో జరిగినట్లు ఒక వేళ నీ భాగస్వామి మారకపోతే ఏమిటి? నీవు అన్యుని లేదా అన్యురాలిని పెండ్లిచేసుకొనినట్లే వారి యొక్క ప్రవర్తనతో లేదా ఆ సమస్యతో జీవించుట నేర్చుకొనవలెను. ఆ విషయంలో నీవు 1 పేతురు 3:1లో చెప్పబడినట్లు మీ భాగస్వామిని క్రీస్తులోనికి జయించులాగున "వాక్యము లేకుండ" మీ మంచి ప్రవర్తనతోనే వారిని జయించుటకు ప్రయత్నించవలెను. తీర్పుదినమున నీవు నీ భార్య/భర్త కొరకు సమాధానము చెప్పవలసినదానివి/వాడవు కావు కాని నీ కొరకే సమాధానమును చెప్పవలెను (రోమీయులకు 14:12). [8]మీ భాగస్వామి లేదా సహజీవి వద్దకు "సాత్వీకమైన మనస్సుతో" వెళ్ళవలెను గలతీయులకు 6:1 చూడు. [9]ఉదాహరణకు, బానిసలు తమ యజమానుడు తమ యెడల దురుసుగా ప్రవర్తించినను ఆయనకు లోబడాలని బైబిల్ చెప్పుచున్నది (1 పేతురు 2:18–20).